

ఎ.యస్.వి. ప్రసాద్

అనగా అనగా ఒక వూరు.

ఆ వూరి కొక కోర్టు.

కోర్టు లోపలా బయటా జనం.

సమయం ఉదయం పదకొండు.

ఎండా వాన ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయ్. 'ఎండా వానా కుక్కల నక్కల పెళ్ళోయ్—' బయట నేరేడు చెట్టు క్రింద పిల్లలు గంతులేస్తున్నారు.

నల్ల కారొకటి రివ్వున దూసుకుంటూ వచ్చి ఆగింది ఆవరణలో. తెలుసున్న వాళ్లది జడ్జీగారిదని వెంటనే గుర్తించారు.

దవాళా బంట్రోతు ఆదరా బాదరా పరిగెత్తాడు.

ఠీవిగా కారు దిగాడు జడ్జి రాఘుచంద్ర రావు.

బట్టతల నొకసారి తడుముకొని తేరి పార చూశాడు.

వరండాలో పోలీసు జవాను అటెంక్షన్‌లో నిలబడ్డాడు.

సైలెన్స్. నిశ్శబ్దం అన్న కేకలు లోపలినుంచి వినబడ్డాయ్.

ఐదు నిమిషాలలో 'ఆడర్....ఆడర.....' అన్న శబ్దంతో కోర్టు సద్దుమణిగింది. కోర్టు గుమాస్తా సాక్షుల్ని పిలవసాగాడు.

* * *

ఆరోజు ఫస్టు తారీఖు.

సమయం ఉదయం ఎనిమిది గంటలవుతుంది. సాధారణంగా ప్రతిరోజూ ఆ టయిమ్‌కే డాక్టర్ రావ్ తన హాస్పిటల్ రౌండ్సు ప్రారంభిస్తాడు. ముందు మేడ మీద పేషంట్లని చూస్తాడు. తర్వాత స్పెషలు రూములు. ఆ తరాత క్రింద వార్డుల్లో పేషంట్లని చూస్తాడు. క్రింద నున్న మూడు జనరల్ వార్డు రూములలో పని ముగించుకొని బయట టేబిల్ మీద పెట్టిన డెటాల్ నీళ్లల్లో చేతులు వాష్ చేసుకుంటాడు. ఆరోజు కూడా రౌండ్సు పూర్తి చేసుకొని చేతులు వాష్ చేసుకుంటున్నాడు డాక్టర్ రావ్. అకస్మాత్తుగా 'లక్ష్మి' అనే పేషంటు వెనుకనుంచి వచ్చి పళ్లు కోసుకునే కత్తిని డాక్టర్ వీపులో గుచ్చినది. వెంటనే రావ్ చిన్నగా అరుస్తు నేలపై పడిపోయాడు. వార్డు బాయ్ రాము కలియబడి లక్ష్మి చేతిలో కత్తి లాక్కున్నాడు. సిస్టర్ మేరి డాక్టర్‌కి ఫస్ట్ ఎయిడ్‌చేసి గదిలోకి చేర్చింది.

'దట్సాల్ యువరానర్' పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన సాక్షిగా ఆయా చెప్పిన వాంగ్మూలాన్ని రికార్డు చేయించాడు.

'నవ్ మై ఫ్రెండ్ కెన్ అస్క్ క్వెశ్చన్స్' ప్రతివాది ప్లీడరువైపు తిరిగి వంగి పల్కాడు.

'నో క్వశ్చన్ మిలార్డ్' ప్రతివాదిప్లీడరు సమాధానం.

* * *

యాజులు అంటే నిజాయితీకి మారు పేరని షాపులో అందరకీ నమ్మకం. తన బంగారు నగల వర్తకం నేడు యింత వృద్ధి అయినదంటే అది యాజుల నిస్వార్ధ సేవ కారణమేనని శేట్ హీరాచంద్ నమ్మకం. అందుకే యాజులిని పనివాడిలాకాక ఒక ఆత్మీయుడులా చూసుకుంటాడు.

# కుడి ఎడమైతే...?

బుడుబు పట్టిన చమటని కండువాతో తుడుచుకున్నాడు యాజులు. అతని మొహంలో సంతృప్తి తొణికిసలాడు తోంది. తనకారోజు పండగ దినం. జీవి తమే సార్థకమయ్యే శుభ గడియలు రాబో తున్నాయ్. శేఖర్‌తో చెప్పి ఈరోజు పెంద రాళే యింటికి వెళ్ళాలని నిశ్చయించు కొన్నాడు.

నలభయ్యవపడి దాటి యాభయ్యవ పడిలో పడ్డాడు యాజులు. జీతపురాళ్ళు తక్కువన్న చింతలేదు. సొంత కొంపా గోడూ లేదన్న విచారంలేదు. మనస్సులో పీడిం చేది ఒకటే దిగులు. అది తనకు వారసుడు లేడని. అతని వేడి నిటూర్పుల వెనుక నుండే వ్యధని ఎవ్వరూ గుర్తించలేరు. గుర్తించగల్గిన అర్ధాంగి కాంతమ్మ చేసేది లేక గుడ్లనీరు కుక్కుకుంటుంది!

'పూరుకో కాంతం, దేముడు కరుణించకపోడు. అన్నిటికీ ఆ స్వామే వున్నాడు!' వోదార్చుస్తాడు యాజులు. కాని అతని గుండెల్లో మంట నార్పే దెవరు.

* * *

'హల్లో....డాక్టర్ హవ్ ఆర్‌యు....?

'అయామ్ ఆల్‌రైట్, థాంక్స్' డాక్టర్ రావ్ మిత్రుడికి కుర్చీ చూపించాడు.

అతని రెండవ చెయ్యికి బ్లెడ్‌ప్రెషర్ కఫ్ కట్టి పరీక్షించింది నర్స్.

'వాట్ రావ్. ఉదయం హైదరాబాదు నుంచి వస్తూనే ఈ సంగతి తెలిసింది. వాట్‌జ్ ది మేటర్—?' సానుభూతిగా అడిగాడు మిత్రుడు.

'నథింగ్ సీరియస్. ఏదో చిన్న అనుకోని సంఘటన. వెనక చిన్న గాయం. అయినా తప్పు నాదేనేమో?' తనలో తాను గొణుకున్నాడు.

'ఏమవుతుందంటావ్ ఈ కేసు. ఎంత ధైర్యం. డాకర్ ప్రాణాలకే ఎసరుపెడితే... మై గాడ్....యిల్లాంటి వాళ్ళని వదలకూడదు జైడిబ్జై అనిడ కేస్మైనా పిచ్చా!'

'నోనో షీఈజ్ ఆల్‌రైట్. నాకూ అర్థం కానిదదే. ఈ కేసులు, విచారణలు అసలు సంగతిని గుర్తించలేవు. కోర్టులకి చెవులేగాని కళ్ళుండవ్. అందుకే నాకు అసహ్యం.'

'వాట్‌జ్ యిట్! నీ కామెపై కోపం లేదా?'

'ఏంతమాత్రం లేదు. అసలు కేసు కూడా వద్దన్నా. కాని స్టాఫ్ అంతా పట్టుబట్టి కేసు పెట్టారు. నే నిలా నలుగురి నోళ్ళల్లోను పడ్డా!' బాధగా అన్నాడు రావ్.

'నోనో.డోన్ట్ గెట్ ఎక్సైటెడ్ రిలాక్స్. నేను మళ్ళీ కలుస్తా' మిత్రుడు నిష్క్రమించాడు.

* * *

కాంతమ్మ కథ వింటే గుండె కరుగని వారుండరు. 'ఉత్తమ యిల్లాలు, సాధ్వి' అని అమ్మలక్కల వువాచ. యాజుల కామె రెండవ భార్య. ఆమె అక్కనే యాజులకిచ్చి మొదటి వివాహం చేశారు. కలరాతో ఆమె మరణించగా కాంతమ్మనిచ్చి రెండవ పెళ్లి చేశారు. ఇది ముప్ఫయి సంవత్సరాల క్రిందటిమాట.

అప్పుడే యవ్వనంలో అడుగు పెట్టిన కాంతమ్మ బంగారు కలలుకంది. రెండవ పెళ్లివాడన్న ధ్యాసేలేదు. పైగా యిరువురిమధ్యా పెద్దంత వయస్సు తేడాలేదు.

'బండెడు పిల్లలతో కలకాలం వర్ధిల్లు తల్లీ' పెద్దలు దీవించారు.

'ఛీ పొండి. నాకేమీ అక్కరలేదు!' సిగ్గుతో కుంచించుకుపోయింది కాంతమ్మ. అదే ఆమె పాలిటి శాపమయినది.

ఆమె గొడ్రాలుకాదు. ఆరు కాన్పులు పోసుకున్న తల్లే. కానీ ఒక్క బిడ్డా దక్కలేదు. అదే దిగులుతో కుమిలిపోతుంది

# నివేదన

ప్రాలనా నీ ప్రేమాల
కుసుమాల మాలనై
పాడనా నీ పాణి
వేణువై వీనియ్యై
వెలుగనా నీ నుదుట
మందార సిందూరమై
నిలువనా నీ అధరాన
మధుర దరహాసమై
ప్రోలనా నీ పాద పద్మాల
మ(క)రందమును భ్రమరమై
కదలనా నీ గుండె లోతుల్లో
అందాల రాధనై

— రఘు&రూప.

కాంతమ్మ. పది సంవత్సరాలయింది. మళ్ళీ కాన్పు మాటేలేదు.

'యింకేమి కాన్పు. నలభయ్యవ పడి దాటిపోతుంటే' అమ్మలక్కలు మూతి విరిచారు.

వాళ్ల మాటలు బాకుల్లా తగిలేవి. తాను గొడ్రాలు....గొడ్రాలు....కాదు. ఎన్నటికీ కాదు. ఆమె అంతరాత్మ నొక్కి పల్కిందా

ఆమె మొక్కని దేముడులేడు.

నోయని నోము లేదు.

దర్శించని పుణ్యక్షేత్రంలేదు.

'ఏమండీ! పోనీ మీరు మళ్ళీ పెళ్లి చేసుకోకూడదూ' ఉండబట్టలేక భర్త నడిగింది కాంతమ్మ గుడ్లనీరు నింపుకొని.

'పిచ్చికాంతం! ఈ వయస్సులో మళ్ళీ పెళ్లా! వెర్రి ఆలోచనలతో మనస్సు, ఆరోగ్యం పాడుచేసుకోకు. దేముడు మనకి అన్యాయం చేయడు'....ఆప్యాయంగా బుజ్జగించాడు యాజులు.

*

'మీ పేరు....?'

'రావ్. డాక్టర్ రాజశేఖరరావ్'

'మీ డిగ్రీ....

'ఎం. బి. బి. యస్. డి. జి. వో.'

'అంటే స్త్రీల వ్యాధుల స్పెషలిస్టన్న మాట!'

'అవును'

'ముద్దాయి లక్ష్మిని మీరు పరీక్షించారా?'

'మా హాస్పటల్‌లో రోగులను నేనే పరీక్షిస్తా!'

'ఆన్సర్ టు ది పాయింట్ మిస్టర్.... సారీ డాక్టర్ రావ్'

'అవును. కాని లోపలి తణిఖీ మాత్రం మొగ డాక్టర్‌చేస్తే అంగీకరించరు. అది సిస్టర్ మేరీ చేసింది.'

'అంటే పూర్తిగా మీరు తణిఖీ చెయ్యలేదన్నమాటేగా!

'అవును....'

'దట్సాల్ మిలార్డ్' ప్రతివాది ప్లీడరు కాల్గొండిపోయాడు.

'కాంతం. నువ్వు వెళ్లిపోతున్నావంటే ఒక ప్రక్క దిగులు నన్ను తినేస్తోంది. మరొక ప్రక్క ఆనందం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. మన చిరకాలవాంఛ తీరబోతోందికదూ...'

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-2141.TEL



వాయిదాలపై ట్రాన్సిస్టర్



స్టాండర్డ్ (జపాన్ మాడల్) 3బ్యాండ్లు ఆల్ వరల్డ్ డబుల్ స్పీకర్ ట్రాన్సిస్టర్ నైట్‌లాంప్ అమర్చబడినది 10 రూ॥ల నెలసరి వాయిదాలపై ప్రతీ గ్రామానికీ, పట్నానికీ పంపవచ్చు. ధర రు 240/-

METRO SALES(80) P B 2164, DELHI-7



1972 లో మీ అదృష్టము

మీ కుడిచేతితో కూడా ఏదైనా ఒక పువ్వు పేరు వ్రాసి ఒక పోస్టు కార్డుమీద తెలుపండి. రు. 1.25 కు రాబోవు 12 నెలలలో మీకు సంబంధించిన వివరాలు, వ్యాపార లాభనష్టములు, ప్రమోషను,ఉద్యోగంలో మార్పు, జననం, వివాహం,సుఖసంతోషములు తెలుపుతూ, దుష్ట నక్షత్రాలనుండి మిమ్ము కాపాడుకొను మార్గం తో సహా తెలుపగలము. ఒక దఫా చూచిన మీరు సంతృప్తి పొందగలరు.

SHRI SARASWATI
JYOTISH ASHRAM,
(APM) BEAS (Amritsar)


# కుడి ఎడమైతే...?

శేర్‌కి ఈ వార్త చెబితే ఎంత సంతోషించాడో తెలుసా? తనకే కొడుకు పుట్టబోతున్నట్లు సంబరపడిపోయాడు—మన వాడికి బంగారు గొలుసొకటి బహుమతి యిస్తానని వాగ్దానం చేశాడు.'

'పుట్టకుండానే మనవాణ్ణి లక్ష్మి వరిస్తోంది. చూశారా' కాంతమ్మ కళ్ళు మెరిశాయ్.

'అవును. మనవాడు అదృష్టజాతకుడవుతాడు.'

'ఊహూ....కాదు. కలెక్టరవుతాడు!'

'అబ్బో అప్పుడె గాలి మేడలు కట్టేస్తున్నావే?'

'మీరే చూస్తారుగా....'

'అది అటుంచు. ఇంటికి వెళ్లేలోగా చుట్టుపక్కలవాళ్లకి పండు ఫలం పంచిపెట్టుకుంటానన్నావుగా....?'

'అవును. ఫలదానం చేసుకుంటే పండంటి కొడుకు పుడతాడు......!'

'శుభం. సాయంత్రమే కానియ్.'

మొత్తానికి కాంతమ్మ గట్టిదే....

ఎలాగైతేనేం సాధించింది....

అంతా ఈశ్వరుడి లీల....

'గుమ్మడిపండువంటి కొడుకుని కని కలకాలం వర్ధిల్లు తల్లీ....'

హుఁ...గుడ్డి మనుష్యులు...గుడ్డి సంఘం...తనను గొడ్రాలంది.....చులకన చేశారు....తనకి తెలుసు.....తన అంతరాత్మకి తెలుసు. తాను గొడ్రాలుకాదు......ఎన్నటికీ.....

* * *

'యువరానర్! దిస్ యీజ్ ఎ సింపుల్ అన్డ్ స్ట్రెయిట్ ఫార్వర్డ్ కేస్. మార్చి ఒకటవ తారీఖు ఉదయం తొమ్మిది గంటలకు లక్ష్మి అనే ముద్దాయి డాక్టర్ రావు వీపులో కత్తిదింపి హత్య చెయ్యబోయింది. దీనికి ప్రత్యక్ష సాక్షులు నర్సు మేరీ, వార్డ్ బాయ్ రాము, ఆయా నరసమ్మ. హత్యా నేరానికి ఉపయోగించబడిన కత్తిపై (ఎక్సిబిట్ నెం1)వున్న వేలిముద్రలు సదరు ముద్దాయి వేలిముద్రలతో సరిపోయినట్లు ఎక్స్‌పర్ట్ వొపినియెన్ చెబుతోంది. దీనితో ముద్దాయిమీద ఆరోపించబడిన నేరం బలపడుతోంది. దైవవశాత్తు డాక్టర్ రావ్ ప్రమాదంనుంచి తప్పించబడ్డారు అయినా హత్యా ప్రయత్న నేరంక్రింద సదరు ముద్దాయి లక్ష్మికి తగిన శిక్ష విధించవలసిందిగా కోర్టువారిని కోరుతున్నా...' ప్రాసిక్యూటర్ తన వాదాన్ని వివరించాడు.

కోర్టులో చిన్న అలజడి రేగింది. దానికి కారణం లేకపోలేదు. ప్రతివాది తరుపున వాదిస్తున్న శేషాచారి పేరుమోసిన వకీలు. ఆయన కేసు పట్టాడంటే గెల్చి తీరవలసిందేనని ప్రతీతి. కాని ప్రత్యక్షంగా పట్టుబడ్డ ముద్దాయి తరుఫున ఈ కేసులో ఆయనెందుకు వాదిస్తున్నాడో బోధపడలేదు జనానికి.

'ఆడర్' . . . 'ఆడర్' . . . సుత్తెతో బల్లమీద కొట్టాడు జడ్జి. క్షణంలో మళ్ళీ నిశబ్దం ఆవరించింది.

జడ్జి రామచంద్రరావు కళ్లజోడుతీసి తుడుచుకున్నాడు. 'వెల్ మిస్టర్ ప్రాసిక్యూటర్. ఈ కేసు మీరూహించినంత సింపుల్ అనుకోను. ముద్దాయి ప్రత్యక్షంగా పట్టుబడింది. కాని హత్యా ప్రయత్నానికి కారణమేమిటో మీరు విశదీకరించలేదు. వాట్‌యీజ్ ది మోటివ్ బిహైండ్ యిట్?!

వాట్ ఈజ్ ది మోటివ్ . . . మోటివ్..! ప్రాసిక్యూటర్ క్షణకాలం మాట్లాడలేకపోయాడు.

'ఐ విల్ టెల్ యు. యువరానర్.' శేషాచారి గొంతు విశ్వాసాన్ని చిల్కుకుంటూ పల్కింది.

కోర్టులో మళ్ళీ చిన్న అలజడి రేగింది.

"ఆడర్ . . .ఆడర్ . . . యూ కెన్ ప్రొసీడ్ మిస్టర్ చారి' కుతూహలంగా అన్నాడు జడ్జి.

'మన ప్రాసిక్యూటర్ మిత్రుడికి మోటివ్ ఎస్టాబ్లిష్ చెయ్యాలన్న సంగతి తెలియక కాదు. కాని ఆయనకి ప్లాసిబుల్ థియరీ లేదు. అందుకే కప్పదాటు వెయ్యడానికి ప్రయత్నించాడు' . . .

కోర్టులో హర్షధ్వానాలు . . . నవ్వులు.

'ఆడర్ . . . ఆడర్' . . . .

'ఇప్పుడు నేను ఎస్టాబ్లిష్ చెయ్యబోయే థియరీకి యిద్దరు వ్యక్తుల్ని పరీక్షించవలసి వుంటుంది. కోర్టువారి అనుమతి కోరుతున్నా' శేషాచారి కంచు కంఠం పల్కింది.

'యూఆర్ కెన్ ప్రొసీడ్ . . .'

డాక్టర్ రావ్ . . . డాక్టర్ రావ్ . . . మూడు సార్లు పిలిచాడు కోర్టు గుమాస్తా.

'డాక్టర్ రావ్. మీరు లక్ష్మి అనే ఈ ముద్దాయిని మొదటిసారి ఎప్పుడు పరీక్ష చేశారు?'

ఫిబ్రవరి 28.

'అప్పు డామెకీ మీకూ మధ్య జరిగిన సంభాషణ క్లుప్తంగా సూటిగా చెప్తారా?'

క్షణకాలం మవునం వహించాడు రావ్.

'నాకు గుర్తుంది. ముద్దాయి ఫిబ్రవరి 28 వ తారీఖున వుదయం 11 గంటలకు మొదటిసారిగా నా దగ్గరకి పరీక్షకి వచ్చింది. ఆమె కంప్లయింట్ ఏమిటనిఅడిగా. ఆమె చాలా సేపు సిగ్గుపడి చివరికిచెప్పింది. తనకి అయిదవ మాసమని. కడుపులో ఏదో తిరుగుతున్నట్లుందంది. ఉదయంపూట వాంతులవుతున్నాయంది నేను కేసుతాలుకు హిస్టరీ తీసుకొని పరీక్షచేశా. లోపలి తణిఖీకోసం ఆమెను వేరేగదిలో సిస్టర్ దగ్గరకు పంపా.' ఆగాడు రావ్.

పది నిమిషాలలో ముద్దాయి తిరిగి వచ్చింది. ఆమెచేతిలో కార్డు తీసుకొని పరీక్షించి సంగతి ఆమెకి చెప్తే . . .

'వెయిట్ ఎ మినిట్. అప్పుడామె హావభావాలు, ముఖావళి ఎలా వున్నాయో చెప్పగలరా?'

'సర్టెన్లీ. ఆమె మొఖాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. వచ్చినప్పుడామె ఎంతో సంతోషంతో . . . సంతృప్తితో సిగ్గుపడుతూ వచ్చింది. ఆమె కళ్ళలో మెరుపు చూడగలిగా. నేను కార్డుచూసి విషయం చెప్పగానే ఆమె ముఖం పాలిపోయింది. ఆమె ముఖావళి ఆకాశం విరిగి మీద పడినట్లుంది. కండ్లల్లో నీరు . . . నిరాశ . . జీవచ్ఛవంలా వుంది.'

'కారణం చెప్పగలరా . . ?

'ఆమె కార్డు మీద వ్రాసివున్న సంగతి ఆమె గర్భిణికాదని. ఆ సంగతే ఆమెకి చెప్పా!'

'నోటిట్ మై లార్డ్.' శేషాచారి గొంతు సవరించుకున్నాడు.

'మరొక్క ప్రశ్న డాక్టర్ రావ్ . . . ముద్దాయి చెప్పిన విషయాలు చూస్తే ఆమె గర్భిణి అనిపిస్తుంది. కానీ పరీక్షల వలన తేలింది ఆమె గర్భిణికాదని. ఇది జరగడం సంభవమా? ఈజిట్ పాసిబుల్..?

'సర్టెన్లీ . . . దీన్నే 'సూడోసయోసిస్' అంటారు. బిడ్డలకోసం అతిగా కోర్కె వుంటే గర్భం దాల్చకపోయినా ఆ లక్షణాలన్నీ కనబడతాయి. ఈమె కూడా ఆ తరగతికి చెందవచ్చు . . . .'

'దట్సాల్ మిలార్డ్'.

డాక్టర్ రావ్ బోనుదిగి బయటికి వచ్చాడు.

సిస్టర్ మేరీ . . . సిస్టర్ మేరీ . . .

'ఫిబ్రవరి 28 వ తారీఖున మీరు లక్ష్మి అనే ముద్దాయిని తణిఖీ చేశారా?,

'అవును. చేశాను.'

'ఈ కార్డుమీద వ్రాసింది మీరే కదూ . . .?'


'అవును.'

'దట్సాల్ యువరానర్ . . .' మేరీ బోను దిగింది.

'యువరానర్. నవ్ మై థియరీ!' శేషాచారి గొంతు సవరించుకొన్నాడు.

కోర్టులో జనం చెవులు నిక్కబెట్టుకొని వినసాగారు.

'ప్రతి హైందవ స్త్రీ కోరుకునేది... మొక్కుకునేది ఒక్కటే. తాను మాతృమూర్తి కావాలని. అప్పుడే ఆమె జన్మ సార్థక మవుతుంది. సంఘంలో స్థానం వుంటుంది. హుందాగా తలఎత్తుకుని బ్రతక గల్గుతుంది. ఈ కేసులో ముద్దాయి పూర్తి పేరు లక్ష్మీకాంతం. ఈమె పరువు మర్యాదలతో బ్రతుకుతున్న యాజులు అనే మధ్య తరగతి వ్యక్తి ధర్మపత్ని. మిలార్డ్, హియ్యర్ యీజ్ ఎ వెరీ వెరీ శాడ్ యండ్ పాథటిక్ స్టోరీ. ఆమె సంతాన విహీనురాలు. కాని అసలు గొడ్రాలు కాదు. ఈమె కడుపున ఒకటి కాదు, రెండు కాదు. ఆరు కాయలు కాశాయి. అయితేనేం. ఒక్క గర్భం కూడా నిలవలేదు. అదే దిగులుతో కుమిలి పోయేదీమె. సంఘంలో జనం గొడ్రాలని వేలెత్తి చూపుతుంటే ఈమె నరకయాతన అనుభవించేది. ఒకసారి ఈమె నల్లులమందు మింగి జీవితం కడ తేర్చుకోవాలని చూసింది. ఆమె జీవితం వ్యర్థమని ఆమె భావన. ఏళ్ళు గడచిపోతున్నా, ఆమెలో ఆశ చచ్చిపోలేదు. ఏనాటికైనా తాను ఒక బిడ్డకి తల్లి అవుతానని నమ్మింది. ఆ నమ్మకంతోనే బ్రతికింది. కానీ ఆమె ఆశ నిరాశ అయింది. నలభయ్యవ పడిలో పడిందీమె. మరి ఒకటి రెండు సంవత్సరాలలో తనకి మాతృత్వం పొందే అర్హత పోతుందే అన్న వ్యథతో కొంతకాలం మంచం పట్టింది. అటువంటి సమయంలో, యువరానర్, ఈమె నెల తప్పింది. ఈమె జీవితంలో వసంతాలు చిగురించాయ్. మరొక వంద సంవత్సరాలు బ్రతకడానికైన సిద్ధపడగలిగే బలం వచ్చింది. ధీమాగా సంఘాన్ని



చూడ గల్గింది. ఉన్నంతలో ఘనంగా వేడుకలు జరుపుకుంది.

మిలార్డ్!... అటువంటి సమయంలో డాక్టర్ పరీక్ష మూలంగా ఈమె గర్భవతి కాదని తెలిసింది. ఆమె నమ్మలేకపోయింది. ఆమె కట్టుకున్న గాలిమేడలు కూలిపోయాయ్. వంద సంవత్సరాలైనా బ్రతక దల్చుకున్న ఆమె పట్టుదల సడలిపోయింది.

ఏమని బ్రతక గలదూ...?

సంఘానికి ఏమని తన మొహం చూప గలదూ....?

ఆమె బ్రతుకుకి యింక వెలుగేమిటి..?

.... అర్థ మేమిటి...?

విభ్రాంతికరమైన ఈ వార్త ఈమెని అల్లకల్లోలం చేసింది. ఆమెలో బలహీనత మళ్ళీ తలెత్తింది. ... బలహీనత ద్వేషంగా మారింది. ... తన బంగారు కలలకు గొడ్డలి పెట్టిందెవరు.? డాక్టర్... డాక్టర్ చెప్పిన విషయం.

యువరానర్... ముద్దాయి యిదివరలో ఏ నేరమూ చెయ్యలేదు. బిడ్డల కోసం ఈమెపడ్డ ఆవేదన వర్ణించ నలవి కాదు. ఆత్మహత్యకు కూడా తలపడిందన్న విషయం ఈమె బలహీనతని, నిస్సహాయతని సూచిస్తోంది.

మిలార్డ్!... క్రైమ్ జరిగిన రోజు

# కుడి ఎడమైతే..?


ఈమె తన వశంలో లేదు. ఏదో అదృశ్య శక్తి ఆమెపై పనిచేసింది. తన బంగారు కలలకి సమాధి కట్టిన డాక్టరుపై పగ తీర్చుకోమని ప్రేరేపించింది. నడిపించింది. ఈ ఘోరాన్ని చేయించింది. ఎట్ ది టైమ్ ఆఫ్ ది క్రైమ్ షి యీజ్ నాట్ యిన్ హెర్ ట్రూ కాన్షస్. ఆమె ఏం చేస్తోందో... దాని పరిణామాలు ఎలా వుంటాయో ఆమె కా క్షణంలో తెలియదు. మిలార్డ్. దిస్ కేస్ పెర్ఫెక్ట్లి కమ్స్ అండర్ 'షెల్టన్స్ లా'. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ క్షణంలో ఆమె యిన్సేన్ అంటే ఆమె పిచ్చిదయింది.

నేరానికి మరొక మోటివ్ లేదు. పైగా ఈమె తన నేరాన్ని ఒప్పుకుంటోంది. ఈమెకి చెడు రికార్డు లేదు. దేర్ఫోర్ యువరానర్ ఐ రిక్వెస్ట్ హిజ్ హైనెస్‌టు కన్సిడర్ దిస్ కేస్ యాజ్ యిన్సేనిటీ అండ్ డూ జస్టిస్ టు మై క్లయింట్'. ....

కోర్టులో తీవ్రంగా చప్పట్లు మోగాయ్. ఆడర్... ఆడర్.... కోర్ట్ యీజ్ ఎడ్జర్న్డ్ ఫర్ టుమారో!

జడ్జి తన కుర్చీమీద నుంచి లేచాడు.

* * *




సమయం పదకొండు గంటలయింది.

కోర్టు రోజుకన్నా కిక్కిరిసి వుంది.

ఎవళ్ళమటుకు వారే ఆదుర్దాగా ఎదురు చూడసాగారు.

పత్రికా విలేఖరులు హడావిడిగా తిరగసాగారు.

జడ్జి రామచంద్రరావు వచ్చి తనసీటులో కూర్చున్నాడు.

కోర్టులో సద్దు మణిగింది.

ఇంతలో ఒక కవరు తీసుకు రాబడింది. గుమాస్తా జడ్జికి అందించాడు.

కవరు విప్పి చదివి నిర్ఘాంతపోయాడు జడ్జి. అనుకోని సంఘటన. అది లక్ష్మీకాంతం మరణవార్త.

కస్టడీలోనే ప్రాణం పోగొట్టుకుంది కాంతమ్మ!?

.... సంఘం యింక ఎంతకాలం ఆమెని గొడ్రాలని చులకన చెయ్యలేదు...

.... ఏ కోర్టు ఆమెని బోను ఎక్కించ లేదు... కాంతమ్మ చచ్చిపోయింది.

ఆమె ఆశలు... బాధలు... అవమానాలు... అన్నీ ఆమెతో చచ్చిపోయాయ్.

లక్ష్మీకాంతమ్మ మరణవార్త ప్రకటించగానే కోర్టులో పెద్ద కలకలం రేగింది. ఇది ఎవ్వరూ వూహించని మలుపు. కొందరు పాపం అని జాలి పడ్డారు. కొందరు కంట తడిపెట్టారు. ... కొంద రామెకి నిద్రమాత్ర లెలా వచ్చాయని సందేహ పడ్డారు.

హాస్పటల్లో నిద్రపోవడానికని తన కిచ్చిన మాత్రలన్నీ దాచుకొని ఒకసారే మింగి ప్రాణాలు తీసుకుందన్న సంగతి వాళ్ళకేం తెలుసు!'

కాంతమ్మ శవాన్ని పోస్టుమార్టమ్ చెయ్యవలసిందిగా కోర్టు ఆజ్ఞాపించింది.

* * *

పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చింది.

అందర్నీ స్తబ్ధుల్ని చేసింది.

డాక్టర్ రావ్ అరచేతో నుదురు బాదుకున్నాడు.

నర్సు మేరీ సిగ్గుతో తలవంచుకుంది.

శేషాచారి కంట తడిపెట్టాడు.

వార్తాపత్రికలు దుమ్మెత్తి పోశాయ్.

రిపోర్టులో వున్న విషయ మిది,

'ఈమె గర్భవతి!' ●